- వరంగల్ సైనిక్ స్కూల్ హైదరాబాద్‌కు!
- కరీంనగర్‌లో దళితబంధువుల నిరసన
- కంది ధర రికార్డు.. క్వింటాలు రూ.10 వేలు
- 83 వేల కోట్ల జీ-సోనీ విలీన ఒప్పందం రద్దు
- హైదరాబాద్‌లో ఇంటర్న్‌షిప్స్ 3 శాతమే!

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


వాట్సాప్‌లో నియర్‌బై షేరింగ్

త్వరలో అందుబాటులోకి రానున్న కొత్త ఫీచర్ › 10


మంగళవారం TUESDAY 23.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 228 ‖ వెల (Price) రూ.6.50

త్రయోదశి

మంగళవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-06. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి రాత్రి 8-40 వరకు. నక్షత్రం: ఆరుద్ర మర్నాడు ఉదయం 6-26 వరకు. వర్జ్యం: పగలు 1-54 నుంచి పగలు 3-36 వరకు. రాహుకాలం: పగలు 3-16 నుంచి సాయంత్రం 4-40 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-05 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-11 నుంచి రాత్రి 12-02 వరకు. అమృతకాలం: రాత్రి 7-49 నుంచి రాత్రి 9-31 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




# అయోధ్యలో రామోత్సవం

## కోవెలలో కొలువైన బాలరాముడు

**అయోధ్యలో అంగరంగ వైభవంగా రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ.. అభిజిత్ లగ్నంలో మహాక్రతువు**


**ప్రధాని మోదీ తొలిహారతి.. 7వేల మందికి పైగా ప్రముఖుల హాజరు.. హెలికాప్టర్లతో పూలవర్షం**

**వెలిగిన రామజ్యోతి.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. నేటి నుంచి భక్తులకు రామయ్య దర్శనం**

- ప్రాణప్రతిష్ఠ వేడుకకు ప్రతిపక్ష నేతలు దూరం
- హాజరుకాని 'రథ యాత్రికుడు' ఎల్‌కే అద్వానీ
- అత్యంత అదృష్టవంతుడిని నేనే: శిల్పి అరుణ్
- ప్రాణప్రతిష్ఠ రోజే ఇండోర్‌లో 15మంది జననం
- బిడ్డకు 'రామ్‌రహీమ్' పేరుపెట్టిన ముస్లిం మహిళ
- అయోధ్యలో కొత్త మసీదు నిర్మాణం మే నెలలో
- ఏటా 5 కోట్ల మంది యాత్రికులు రావొచ్చు.. ట్రావెల్ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ అంచనా

కొత్త కోవెలలో సోమవారం చిన్నారి రామయ్య ఆసీనుల య్యాడు. అభిజిత్ లగ్నంలో 84 సెకన్ల దివ్యముహూర్తాన అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అట్టహాసంగా జరిగింది. ధవళవర్ణ శిల్పశోభిత గర్భాలయంలో నీలమేఘశ్యాముడై రామ్‌లల్లా విరాజిల్లాడు. పీఠాధిపతులు, పూజారులతోపాటు ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందీబెన్ పటేల్ వెంట రాగా.. భవ్యమందిరంలో రాముడికి ప్రధాని మోదీ తొలి హారతినిచ్చారు. ఆలయంపై హెలికాప్టర్ల నుంచి పూలవర్షం కురుస్తుంటే.. రామనామ స్మరణతో సరయూతీరం మార్మోగింది. వేడుకను కనులారా వీక్షించి భక్తకోటి పులకించిపోయింది.

- కథనాలు లోపలి పేజీల్లో....





## ఎమ్మెల్సీలుగా బల్మూరి, మహేశ్

ధ్రువపత్రాలను అందించిన రిటర్నింగ్ అధికారి › 5

## మారేది పేరే.. పోర్టల్ కాదు!

ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామన్న కాంగ్రెస్ నేతలు

అసాధ్యమని తేలడంతో పేరు మార్పుతో సరిపెట్టే యోచన

'భూమాత'గా పేరు మార్చేందుకు సర్కారు కసరత్తు › 2

## గుండెపోటుతో ఐదేండ్ల బాలిక మృతి!

యూపీలో ఘటన › 10

## మరాఠ్వాడాలో మృత్యుఘోష

నిరుడు 1,088 మంది రైతుల బలవన్మరణం

డివిజినల్ కమిషనర్ ఆఫీస్ నివేదికలో వెల్లడి › 10






# హామీలు అమలయ్యేదాకా వదలం



**అబద్ధాలతో తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్.. ఇచ్చిన హామీలను ఎగవేసే యత్నం: కేటీఆర్**

- కాంగ్రెస్‌కు ఇప్పటికే పలువర్గాలు దూరం
- పార్లమెంట్ ఎన్నికల్లో ఈ అవకాశాన్ని మనం అనుకూలంగా మార్చుకోవాలి
- మాట్లాడకముందే కాంగ్రెస్ ఉలికిపాటు..
- కేసీఆర్ అసెంబ్లీకొస్తే వాళ్ల పరిస్థితి ఏంటో!
- బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే కథానాయకులు
- సోషల్‌మీడియాను బలంగా వాడుకోవాలి
- ఫిబ్రవరి మొదటివారం నుంచి అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పార్టీ సమీక్షలు: కేటీఆర్

> అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ ఊహించలేదు. అందుకే ఇష్టమొచ్చినట్టు హామీలు గుప్పించింది. ఇప్పుడు అమలు చేయలేక ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నది. బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఉదాసీన వైఖరి, మీమాంస వీడాలి. కాంగ్రెస్ నేతలు అప్పుడేం మాట్లాడారో ఇప్పుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి.
>
> *- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

హైదరాబాద్, జనవరి 22 (నమస్తే తెలంగాణ): ఆరు గ్యారెంటీలతోపాటు ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేసేదాకా కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టబోమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చి చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, వారిద్దరు బీఆర్‌ఎస్‌ను లేకుండా చేయాలనే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదానీని రాహుల్‌గాంధీ దొంగ అని అంటుంటే రేవంత్‌రెడ్డి మాత్రం దొర అని అంటున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం తెలంగాణభవన్‌లో నిర్వహించిన నల్లగొండ పార్లమెంట్ › 2వ పేజీలో

### బురదజల్లుడే కాంగ్రెస్ పని



- హామీలు అమలు చేయలేక చిల్లర చేష్టలు
- బీఆర్‌ఎస్ చేతిలోనే బీజేపీ ముఖ్యుల ఓటమి
- మీడియాతో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి
- రేవంత్ పరిణతి లేని సీఎం: మధుసూదనాచారి › 2

### కోమటిరెడ్డి తాత తరం కాదు



- తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్‌ఎస్ ఉంటది
- నువ్వో, నీ బాసో మరో ఏక్‌నాథ్ షిండే అవుతరు
- ప్రగల్భాలు మాని పాలనపై దృష్టి పెట్టండి
- పాలన చేతకాకపోతే తప్పుకోండి: జగదీశ్‌రెడ్డి › 2

# కోర్ కొలువులకు ఢోకా లేదు

**ఇంజినీరింగ్ కోర్ కోర్సులు భవిష్యత్తుకు అవసరం**

**వేతన వ్యత్యాసం వల్లే సీఎస్‌ఈకి భారీ డిమాండ్**

**తల్లిదండ్రులే పిల్లలను ఆ కోర్సుల్లోకి నెడుతున్నారు**

**'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఐఐటీ-తిరుపతి డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ**




హైదరాబాద్, జనవరి 22 (నమస్తే తెలంగాణ): దేశ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కోర్ ఇంజినీరింగ్ కోర్సులు అవసరమని.. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ కోర్సులను విద్యాసంస్థలు కొనసాగించాలని ఐఐటీ తిరుపతి వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్‌ఈ) కోర్సులకు ప్రస్తుతం డిమాండ్ ఉన్నా, కొంతకాలానికి ఇప్పుడున్న డిమాండ్ ఉండకపోవచ్చని విశ్లేషించారు. ఒకే కోర్సు పట్ల విద్యార్థులు ఆకర్షితులవడం అంతమంచిది కాదని అన్నారు. కందిలోని ఐఐటీహెచ్‌లో నిర్వహించిన 'ఇన్వెంటివ్-24'లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన కేఎన్ సత్యనారాయణ 'నమస్తే తెలంగాణ'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. తెలుగు నేపథ్యం ఉన్న ఆయన ఐఐటీ మద్రాస్‌లో బీటెక్ పూర్తిచేసి, అమెరికాలో ఎంఎస్, పీహెచ్‌డీ చేశారు. ఐఐటీ మద్రాస్‌లో ప్రొఫెసర్‌గా చేరి, ప్రస్తుతం ఐఐటీ తిరుపతి వ్యవస్థాపక డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు ఆయన మాటల్లోనే..

### తయారీ రంగం కీలకం


దేశంలో తయారీరంగం వేగంగా పెరుగుతున్నది. దేశాభివృద్ధికి ఈ రంగమే కీలకం. భవిష్యత్తులో ఈ రంగంలోనే అత్యధిక ప్రాజెక్టులు రాబోతున్నాయి. దేశ జీడీపీలో తయారీ రంగం వాటా ప్రస్తుతం 17 శాతంగా ఉన్నది. దీన్ని 2025 నాటికి 25 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇన్ఫ్రా, మాన్యుఫాక్చరింగ్ › 6వ పేజీలో

# మెట్రో రెండోదశకు గ్రీన్‌సిగ్నల్

- గత ప్రతిపాదనలకంటే 6 కి.మీ తగ్గిన దూరం
- 7 కారిడార్లలో 70 కి.మీ అలైన్‌మెంట్ రూపకల్పన
- హెచ్ఎంఆర్ఎల్ ప్రతిపాదనలకు సర్కారు ఆమోదం
- చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లిలో ఇంటర్‌చేంజ్‌లు
- నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టుకు వయాఎల్‌బీ లైన్
- కారిడార్-3తో లింకుతో అతిపెద్ద మెట్రోలైన్‌గా గుర్తింపు



హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 22 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహానగరంలో మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది. నగరంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్తు రవాణా అవసరాల దృష్ట్యా, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా హైదరాబాద్ మెట్రో రైలు రూట్ల విస్తరణ ప్రాజెక్టు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే › 5వ పేజీలో



# కిం కర్తవ్యం!?

**కేఆర్‌ఎంబీపై ఏం చేద్దాం?.. సర్కారు మల్లగుల్లాలు**

**ప్రాజెక్టుల అప్పగింతపై అధికారులతో తర్జనభర్జన**

**కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయం**

హైదరాబాద్, జనవరి 22 (నమస్తే తెలంగాణ): కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కేఆర్‌ఎంబీ)కు ప్రాజెక్టులను అప్పగించేందుకు సిద్ధమైన ప్రభుత్వం ఇప్పుడు డైలమాలో పడిపోయింది. ఇప్పుడేం చేయాలి? అనేదానిపై తర్జనభర్జనలు పడుతున్నది. కేంద్రజల్‌శక్తి శాఖ ఈ నెల 17న ఇరు రాష్ట్రాలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, వాటికి సంబంధించిన 15 ఔట్‌లెట్లను కేఆర్‌ఎంబీకి అప్పగించాలని ఆదేశించింది. అందుకు రెండు రాష్ట్రాలు అంగీకరించాయని ఇటీవల విడుదల చేసిన మినిట్స్‌లో కేంద్రజల్‌శక్తిశాఖ స్పష్టంగా తెలిపింది. ప్రాజెక్టుల అప్పగింతతో తెలంగాణకు తీవ్ర నష్టమని, కాంగ్రెస్ సర్కారు నిర్ణయంపై తెలంగాణవాదుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదని కాంగ్రెస్ సర్కారు చెప్తున్నది. కానీ, ఇప్పుడేం చేయాలి? అన్నదానిపై తర్జనభర్జనలు పడుతున్నది. ప్రాజెక్టుల అప్పగింత అంశంపై కేంద్ర జల్‌శక్తిశాఖకు లేఖ రాసేందుకు సిద్ధమైందని తెలుస్తున్నది. ప్రాజెక్టులను అప్పగించబోమని స్పష్టంగా తెలియజేయాలని నిర్ణయించినట్టు సమాచారం. అదీగాక ఇటీవల నిర్వహించిన సమావేశంలో తెలంగాణ వెల్లడించిన అభిప్రాయాలను సరిగా నమోదు చేయలేదని, వాటిని › 6వ పేజీలో

## కొయినా నీళ్లపై సర్కారు డైలమా

- ఎట్టకేలకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి
- అందుకు సంబంధించిన వివరాల సేకరణ › 6
- ఇరిగేషన్ అధికారులతో సీఎస్ ప్రత్యేక సమీక్ష

# ఫిబ్రవరి చివర్లో రేషన్ దరఖాస్తులు!



- అప్లికేషన్ల స్వీకరణకు సివిల్‌సప్లయ్ కసరత్తు
- అభయహస్తంతో సంబంధం లేకుండానే..
- మళ్లీ 'మీసేవ'ల వద్ద క్యూ కట్టాల్సిందే! › 3